W W W.EPAPER.MAHADAILY.COM

# మహా పత్రిక



ఖమ్మం

భద్రాద్రి కొత్తగూడెం

20-11-2025



09

## పత్తి కొనుగోళ్లపై కేంద్రం వివక్ష..!

- ఎకరాకు 7 క్వింటాళ్లు' నిబంధన రద్దు చేయాలి
- 2 లక్షల రుణమాఫీ చేసిన దమ్మున్న ప్రభుత్వం మాదే
- రైతు రాజ్యంపై బురద జల్లొద్దు
- పామాయిల్ దిగుమతి సుంకం పునరుద్ధరించాలి
- రైతాంగాన్ని అవమానించవద్దని ప్రతిపక్షాలకు మంత్రి తుమ్మల హితవు

స్వార్థ రాజకీయాల కోసం రైతులను రెచ్చగొట్టవద్దని, తెలంగాణ రైతు రాజ్యంపై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు ప్రతిపక్షాలకు అల్టిమేటం జారీ చేశారు.



07

## కోటి మంది మహిళలకు చీరల పంపిణీ

కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , నిర్వహించగా ఈ వీసీలో మంత్రి తుమ్మల పాల్గొన్నారు.




09

## సభ్యుల సహకారంతోనే నేస్తం ట్రస్ట్ సేవలు

### ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి

14 సంవత్సరాలుగా అభాగ్యులకు అండగా చేయి చేయి కలుపుదాం చేయూతనిద్దాం అనే నినాదంతో ప్రారంభించిన నేస్తం ట్రస్ట్ 14 వసంతాలు పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందని ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి అన్నారు.




06

## వయోవృద్ధుల సంక్షేమమే లక్ష్యం

వయోవృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పేర్కొన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కటింగ్ చేసి వేడుకలను ప్రారంభించారు.

## ఖమ్మం, కొత్తగూడెం జిల్లాల్లో రాజకీయ వేడి!

స్థానిక సంస్థల ఎన్నికల షెడ్యూల్ వాతావరణం ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల్లో అత్యంత ఆసక్తికరంగా మారింది. గెలుపు గుర్రాలను బరిలోకి దించేందుకు రాజకీయ పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఎవరు పోటీ చేస్తారు, ఎవరికి టికెట్ దక్కుతుంది, గెలుపు ఎవరిదనే చర్చలు పల్లెల్లో వేడెక్కాయి.

ఖమ్మం జిల్లాలో 20 మండలాలు 571 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. పంచాయతీ ఎన్నికలు మూడు విడతల్లో జరగనున్నాయి. ప్రతీ దశలోనూ ఇక్కడ హెూరాహెూరీ పోరు తప్పదని అంచనా.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో 22 మండలాలు 471 గ్రామ పంచాయతీలు ఉన్నాయి. ఇక్కడ కూడా ఎన్నికలు మూడు విడతల్లో జరుగుతాయి.

## ఓటర్ల జాబితాపై ఎస్ఈసీ ఫోకస్!

రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా, గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితా సవరణకు ఎస్ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 20 నుంచి 23వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించనున్నారు. 20న దరఖాస్తులు/ అభ్యంతరాల స్వీకరణ, 21న పరిష్కారం, మరియు 23వ తేదీన తుది ఓటర్ల జాబితాతో పాటు పోలింగ్ కేంద్రాల ప్రచురణ జరగనున్నట్లు ఎస్ఈసీ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.




# ఎలక్షన్ వార్..!

- ఇక పల్లెల్లో రాజకీయ వేడి
- టికెట్ల వేటలో నేతలు
- హైకోర్టు తీర్పుతో షెడ్యూల్ రద్దు
- త్వరలోనే ముహూర్తం!

ఖమ్మం బ్యూరో, మహా

గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పతాక స్థాయికి చేరింది. టికెట్ల కోసం నాయకుల పరుగులు, అధికారుల సన్నాహాలు, వార్డుల వారీగా హెూరాహెూరీ పోరుకు సూచనలతో పల్లె రాజకీయాలు రగులుతున్నాయి. పంచాయతీ ఎన్నికలపై నెలకొన్న చిక్కుముడి ఇప్పుడిప్పుడే వీడుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో.. పార్టీ పరంగా ఆ మేరకు సీట్లు కేటాయించాలని నిర్ణయం తీసుకుంది. అయితే, బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా ఇప్పటికే విడుదలైన పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రద్దయ్యింది. వచ్చే నెల రెండో వారంలో కొత్త షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది.

09

## ప్రజా సమస్యలను పరిష్కారించడంలో
# కాంగ్రెస్ విఫలం



**దమ్మపేట, మహా:** కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు చేయబడి నేటికి రెండు సంవత్సరాల కాలం పూర్తి చేసి ,మూడవ సంవత్సరం లోకి అడుగులు వేస్తున్నా గానీ ప్రజా సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని బిఆర్ ఎస్ పార్టీ మండల అద్యక్షులు దొడ్డా రమేష్ విమర్శించారు. ఈ మేరకు బిఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లా అద్యక్షులు రేగా కాంతారావు ఆదేశానుసారం ,నియోజకవర్గ ఇన్చార్జి మెచ్చా నాగేశ్వరరావు అద్యక్షతన మండల కార్యాలయం ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. అనంతరం యంపిడివో రవీంద్రారెడ్డి కి వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా మండల అద్యక్షులు దొడ్డా మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ప్రజా పాలనలో రహదారులన్నీ గుంతలమయంగా మారాయని ఆవేదన చెందారు. ఇందిరమ్మ ఇండ్ల పేరుతో ఇసుక లభించడం లేదని ,అడ్డదారిలో అక్రమార్కులను పెంచి పోషిస్తున్నారని విమర్శించారు. ఇసుక ,మట్టి దందాలు రోజురోజుకి మితిమీరి పోతున్నాయన్నారు. ఫెన్షన్ దారులకు సక్రమంగా ఫెన్షన్ లు ,రైతులకు రైతుభరోసా అందించడం లో జాప్యం చేస్తున్నారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజా సమస్యలు పరిష్కరించడంలో పూర్తిగా విఫలమైందని ఆరోపించారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ దారా మల్లిఖార్జునరావు, మండల ఉపాధ్యక్షుడు గాజుబోయిన యేసు బాబు, మాజీ సర్పంచ్ ఉయ్యాల చిన వెంకటేశ్వరావు, యువజన విభాగ నియోజకవర్గ అధ్యక్షులు యార్లగడ్డ శ్రీనివాసరావు,నాయకపోడు సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు రావుల శ్రీనివాసరావు,మహేష్,మాజీ ఎంపీటీసీ కాసిని శ్రీను, బీసీ సంఘం నాయకులు తాళ్ల వెంకటేశ్వరావు,మండల నాయకులు సోడెం గంగరాజు,కుకలకుంట రవి, అబ్దుల్ జిన్న,కోర్స వెంకటేశ్వరావు,ఎస్ సి సెల్ నాయకులు మద్దెల పుల్లారావు,తోలెం మల్లేశ్వరావు,వల్లెపు నాగేశ్వరావు,కేసిన మధు, వాడపల్లి ఆనంద్రావు,మిడత లక్ష్మీనారాయణ,గణేష్,నూతి అజయ్,మడిపల్లి పోలయ్య తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు-బయ్యారం క్రాస్ రోడ్డు వరకు.. తక్షణ మరమ్మతులు.. లైటింగ్ వెంటనే ఏర్పాటు చేయాలి



**మణుగూరు, మహా:** మణుగూరు నుండి బయ్యారం క్రాస్ రోడ్ వరకు ప్రధాన రహదారి గుంతల మయమై ప్రమాదాలకు కేంద్రబిందువుగా మారిందని, లైటింగ్ లేక అనేక ప్రమాదాలు జరుగుతూ ప్రజలు ప్రాణాలు కోల్పోతున్నారని అఖిలపక్ష పార్టీలు, సంఘాల నాయకులు ఆవేదన వ్యక్తం చేశారు. రహదారిని తక్షణమే మరమ్మతు చేసి, అవసరమైన చోట లైటింగ్ ఏర్పాటు చేసి, దుమ్ము–ధూళి సమస్యలకు పరిష్కారం చూపాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ (ప్రజాపందా) ఆధ్వర్యంలో మణుగూరులోని స్నేహ గార్డెన్ ఫంక్షన్ హాల్లో అఖిలపక్ష పార్టీలు, సంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. యాష్ కంకర వేసి బాధ్యత నుండి తప్పించుకునే అధికారుల నిర్లక్ష్యం కారణంగా రహదారి పరిస్థితి అత్యంత దయనీయంగా మారిందన్నారు. ఆర్ మధుసూదన్ రెడ్డి, దుగ్యాల సుధాకర్, పున్నం బిక్షపతి, వై పూర్ణచందర్ రావు, రవి, గుర్రం శ్రీనివాస్, బోయిళ్ళ వెంకటేశ్వర్లు, బత్తుల వెంకటేశ్వర్లు, జె. సూర్యనారాయణ రావు, తురక మధు తదితరులు పాల్గొన్నారు.

## రూ. 40 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన ఖమ్మం ఎంపీ రఘురాం రెడ్డి



**ఖమ్మం సిటీ, మహా:** ప్రైవేట్, కార్పొరేట్ హాస్పిటళ్లలో అత్యవసర వైద్య చికిత్స పొందిన పేదలను ఆర్థికంగా ఆదుకునేందుకు.. తన సిఫారసుతో మంజూరైన 125 సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి బుధవారం నగరంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంప్ కార్యాలయంలో పంపిణీ చేశారు. తద్వారా.. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల లబ్ధిదారులకు రూ.40లక్షల మేరకు లబ్ధి చేకూరింది. ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. పేదల ఆరోగ్యానికి రాష్ట్ర ప్రభుత్వం భరోసాగా నిలుస్తోందని అన్నారు. అత్యవసర వైద్య చికిత్సల కోసం ఇప్పటికే అనేకమందికి ఎల్ ఓ సి లు మంజూరు చేసామని పేర్కొన్నారు.

# ప్రభుత్వ అసుపత్రిలో ప్రసవాల సంఖ్యను పెంచాలి

**పీహెచ్సీ ని చెరువుమాధారం తరలింపు కు చర్యలు. ఆసుపత్రి ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్ శ్రీజ**



**నేలకొండపల్లి, మహా:** ప్రభుత్వ హస్పిటల్ లో ప్రసవాల సంఖ్య ను పెంచాలని జిల్లా అదనపు కలెక్టర్ డాక్టర్.పి.శ్రీజ సూచించారు. బుధవారం స్థానిక ప్రభుత్వ . హస్పిటల్ ను ఆకస్మికంగా తనీఖీ చేశారు. హస్పిటల్ మొత్తం కలియతిరిగారు. రోగుల ను వివరాలు అడిగి తెలుసుకున్నారు. ల్యాబ్, కాన్పుల గది, ఆపరేషన్ లు చేసే గదులను పరిశీలించారు. చెరువుమాధారం లోని పల్లె దవాఖాను ను పరిశీలించారు. పీహెచ్సీ ఏర్పాటు కు అవసరమైన చర్యలు గురించి చర్చించారు. అనంతరం సీహెచ్సీ లో వైద్యాధికారులతో ప్రత్యేక సమావేశం ను నిర్వహించారు. ప్రభుత్వ హస్పిటల్ ప్రసవాల సంఖ్య ను పెంచేందుకు అవసరమైన సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అందుకు అవసరమైన సౌకర్యాలు గురించి అడిగి తెలుసుకున్నారు. అందుకు అవసరమైన వాటిని వెంటనే అంచనాలు వేయాలని పంచాయతీరాజ్ అధికారులను ఆదేశించారు. సీహెచ్సీ కి రోగుల సంఖ్య ఎక్కువైతున్నందున్న నేలకొండపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ను చెరువుమాధారం కు తరలించాలని ఆదేశించారు. చెరువుమాధారం పల్లె దవాఖానా లో ఏర్పాటు చేయనున్న పీహెచ్సీ కి కనీస సౌకర్యాలు కల్పించేందుకు రూ.10 లక్షలతో అంచనాలు సిద్ధం చేయాలని సూచించారు. ఈ నెలాఖారు లోపు పీహెచ్సీ ని చెరువుమాదారం పంపించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రసవాలు పెంచేందుకు వైద్యాధికారులు సమన్వయం తో ముందుకు సాగాలని సూచించారు. హస్పిటల్ లో సౌకర్యాలు కల్పిస్తామని పేర్కోన్నారు. నేలకొండపల్లి సామాజిక ఆరోగ్య కేంద్రంలో మెరుగైన "వైద్య సేవలు అందించేందుకు అవసరమైన వాటి కోసం అంచనాలు సిద్ధం చేయాలని పీఆర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా హస్పిటల్ ఆక్రమణ కు గురైందని విలువైన స్థలం ను స్వాధీనం చేసుకోవాలని సామాజిక కార్యకర్త పసుమర్తి శ్రీనివాస్ వినతి పత్రం అందించారు. తమకు పెండింగ్ వేతనాలు అందించాలని స్వీపర్లు వినతి పత్రం అందించారు. వివిధ సమస్యల పై స్థానిక కాంగ్రెస్ నాయుకురాలు మామిడి సుభద్ర వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్.కె.రాజశేఖర్, ఎంపీడీఓ యం.యర్రయ్య, మండల పంచాయతీ అధికారి సి.హెచ్.శివ, పంచాయతీరాజ్ డీఈఈ వంశీ, ఏఈ ప్రసాద్. వైద్యాధికారులు మంగళ. కె.రాజేష్. శ్రావణ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉడ్ ఫర్నీచర్ ఉచిత శిక్షణకు ధరఖాస్తు చేయండి



**దమ్మపేట, మహా :** ఉమ్మడి ఖమ్మం జిల్లా వ్యాప్తంగా ఉన్న కుమ్మర యువకులకు ఉచితంగా ఉడ్ ఫర్నీచర్ శిక్షణా కార్యక్రమం లో శిక్షణ పొందేందుకు ధరఖాస్తులు స్వీకరించబడుతున్నట్లు భద్రాద్రి జిల్లా కుమ్మరి సంఘం అద్యక్షులు బాడిశ శంకరరావు తెలిపారు. ఈ మేరకు స్థానిక జిల్లా అసోసియేట్ అద్యక్షులు గంగాధర శ్రీనివాసరావు నివాసంలో ,జిల్లా యువజన విభాగం అద్యక్షులు బాడిశ ప్రవీణ్ కుమార్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవతరగతిలో ఉత్తీర్ణత సాదించి ,18 నుండి 35 ఏళ్ళ లోపు వయస్సున్న యువతీయువకులు ఉడ్ ఫర్నీచర్ శిక్షణా శిభిరం లో ధరఖాస్తులు చేసుకోవచ్చునని తెలిపారు. రాష్ట్ర కేంద్ర ప్రభుత్వాల సంయుక్త ఆధ్వర్యం లో చేస్తున్న ఒక కార్యక్రమానికి మన జిల్లా కుమ్మరి సంఘం జిల్లా అధ్యక్షులు బాడీశ శంకర్ రావు చొరవ తో "ఉడ్ ఫర్నిచర్ ట్రైనింగ్" కొరకు కుమ్మరి కుల అభ్యర్థుల నుండి ధరఖాస్తులు చేసుకునేలా చర్యలు తీసుకున్నారు. పూర్తిగా భోజన వసతులతో 3 నెలల పాటు శిక్షణ కార్యక్రమాన్ని రాజమండ్రి మరియు హైదరాబాద్ కేంద్రాలుగా ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. తదుపరి అప్రెంటిస్ లో ఎవరైతే శిక్షణ కార్యక్రమంలో సర్టిఫికెట్ పొందుతారో వారికి అప్రెంటిస్‌లో 15 వేల రూపాయల జీతం (భృతి)ను అందిస్తూ యువతీయువకులను ప్రోత్సహిస్తారని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమానికి ఆసక్తి ఉన్న యువతీయువకులు మీ పేర్లను గురువారం సాయంత్రం వరకు జిల్లా అధ్యక్షులు బాడిశ శంకర్ రావుకు తెలియజేయాగలరని కోరారు.

**సంప్రదించాల్సిన ఫోన్ నెంబర్ 8328014367**

ఈ కార్యక్రమంలో పెద్దారపు నాగరాజు ,సోమవరపు శ్రీనివాస్ ,మోదుంపరపు వెంకట్ ,సెగ్గం వెంకటేశ్వరరావు ,నూతులపాటి నర్సయ్య ,కపిలేశ్వరపు బాలాజీ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యం పెంపొందించుకోవాలి

**ఖమ్మం , మహా:** విద్యార్థులు పుస్తక పఠన నైపుణ్యం పెంపొందించుకోవాలని గ్రంథాలయాలలో విస్తృతమైన పరిజ్ఞానం కలిగే పుస్తకాలు అందుబాటులో ఉంటాయని గ్రంథాలయ సేవలు వినియోగించుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి చైతన్య జైని సూచించారు . గ్రంథాలయ వారోత్సవాల ఆరవ రోజు విశిష్ట అతిథిగా హాజరై మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞాన సర్వసాలని పుస్తకాలు వార్త పత్రికలు చదివి జ్ఞానం పెంచుకోవాలని అన్నారు . అనంతరం పాఠశాల విద్యార్థులకు గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ముగ్గుల పోటీలు , మెహేంది పోటీలు నిర్వహించారు . ఖమ్మం నగరం కి చెందిన పలు ప్రభుత్వ ప్రవేట్ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు . ఈ గ్రంథాలయ వారోత్సవాలలో జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కరుణ కుమారి , గ్రంథాలయ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు కేవిఎస్ఎల్ ఎన్ రాజు , సెక్రటరీ ఇమామ్ , గ్రంథాలయ సంస్థ ఉద్యోగులు జె భాస్కర్ , సిహెచ్ శ్రీనివాస్ , ఎస్ లలిత , కుమారి పాల్గొన్నారు.

# సామినేని హత్యపై దశలవారీ పోరాటాలు

- నిందితుల అరెస్ట్ కు 25న నిరసన దీక్ష
- ఇది ముమ్మాటికీ రాజకీయ హత్యే..!
- రాష్ట్రవ్యాప్త ఉద్యమాలకు పార్టీల నిర్ణయం
- సీపీఐ(ఎం) ఖమ్మం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం
- హాజరైన బీఆర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ నేతలు



**ఖమ్మం, మహా:** చింతకాని మండలం పాతర్లపాడు గ్రామ మాజీ సర్పంచ్, సీపీఐ(ఎం) ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కమిటీ మాజీ సభ్యులు సామినేని రామారావు హత్యకేసు విచారణ పక్కదోవ పట్టేలా సాగుతోందని, ఘటన జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయటంలో పోలీసుల నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ 25వ తేదీన దీక్ష చేపట్టాలని వివిధ పార్టీలు, ప్రజాసంఘాల నేతలు పిలుపునిచ్చారు. సీపీఐ(ఎం) మధిర డివిజన్ కమిటీ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు అధ్యక్షతన ఖమ్మంలోని సుందరయ్య భవనంలో బుధవారం ఏర్పాటు చేసిన రౌండ్ టేబుల్ సమావేశానికి (బీర్ఎస్, సీపీఐ, సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్, న్యూడెమోక్రసీ, వివిధ ప్రజాసంఘాల నేతలు హాజరయ్యారు. రామారావు హత్యపై దశలవారీ పోరాటాలు చేపట్టాలని నిర్ణయించారు. రాష్ట్రవ్యాప్తంగా సమష్టి ఉద్యమానికి పిలుపునిచ్చారు. కుట్రపూరిత కోణంలో రామారావు హత్యకేసు విచారణ సాగుతోందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు ఆరోపించారు. హత్య జరిగిన అక్టోబర్ 31వ తేదీన రామారావు సతీమణి స్వరాజ్యం ఫలానా వారు ఈ హత్యకు పాల్పడ్డారని పోలీసులకు ఫిర్యాదు చేసినా హంతకులను, కుట్రపన్ని హత్య చేయించిన వారిని ఇంతవరకూ అరెస్టు చేయలేదన్నారు. పోలీసు విచారణ హంతకులను, హత్యకు కుట్రదారులను పట్టుకునే పద్ధతిలో కాకుండా రామారావు కుటుంబం పైనో, ఆయన జీవితకాలం విశ్వసించిన పార్టీపైననో నేరం మోపే పద్ధతిలో సాగుతోందన్నారు. కిరాయి హత్యల సంస్కృతిని ఆదిలోనే తుంచకపోతే మిగతాపార్టీల నాయకులకూ ప్రమాదమని ఎమ్మెల్సీ, బీఆర్ఎస్ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్ ఆందోళన వ్యక్తం చేశారు. రామారావు హత్యను రాష్ట్ర సమస్యగా పరిగణించి తీవ్రంగా ఖండించాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ భావ ఘర్షణకు మాత్రమే ప్రాధాన్యం ఇస్తుంది తప్ప భౌతిక దాడులకు తమపార్టీ మద్దతు ఉండదన్నారు. హత్య జరిగి 20 రోజులైనా నిందితులను అరెస్టు చేయకపోగా.. పక్కదోవ పట్టేలా విచారణ సాగిస్తున్న పోలీసు అధికారులను బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. రామారావుది ముమ్మాటికీ రాజకీయహత్యేనని మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అన్నారు. కిరాయి హత్యల సంస్కృతిని ఖండించాల్సిందేనన్నారు. రాజకీయ హత్య కాదేమో..! అని ప్రజలను నమ్మించే ధోరణిలో కాంగ్రెస్ తీరు ఉందని జడ్పీ మాజీ చైర్మన్ లింగాల కమలరాజ్ ఆరోపించారు. ఈ కేసు విచారణ న్యాయబద్ధంగా సాగటం లేదన్నారు. రామారావు హత్యకేసు పక్కదారి పట్టేలా విచారణ సాగుతోందని సీపీఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ ఆరోపించారు. అధికారపార్టీ ఒత్తిడికి తలొగ్గి నిందితులను పట్టుకోవటంలో పోలీసులు ఉద్దేశపూర్వక జాప్యం చేస్తున్నట్టుగా కనిపిస్తోందని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ జిల్లా కార్యదర్శి గోకినేపల్లి వెంకటేశ్వర్లు ఆరోపించారు. రాజకీయ హత్యకాకపోతే మకేంటనేది? నిరూపించాల్సిన బాధ్యత పోలీసులపై ఉందని సీపీఐ(ఎంఎల్ ) న్యూ డెమోక్రసీ జిల్లా కార్యదర్శి కోలా లక్ష్మీనారాయణ ప్రశ్నించారు. ఈ రౌండ్ టేబుల్ సమావేశంలో సామినేని రామారావు కుమారుడు విజయ్, టీడీపీ జిల్లా నాయకులు కేతినేని హరీశ్, సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాచెర్ల భారతి, బండి రమేశ్, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై.విక్రమ్, బొంతు రాంబాబు, మాదినేని రమేశ్. యర్రా శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు మెరుగు సత్యనారాయణ, సీనియర్ నాయకులు ఎం. సుబ్బారావు. ఎన్డీ నేతలు పరకాల లక్ష్మి, ముత్యాలు, జాన్ రెడ్డి, బచ్చలకూర రఖాన్సీ, కొల్లేటి నాగేశ్వరరావు, పీడీఎస్ యూ నాయకులు వెంకటేశ్ తదితరులు పాల్గొన్నారు.

## పత్తిని మద్దతు ధరకి కొనేలా ప్రభుత్వం చర్యలు చేపట్టాలి

**జూలూరుపాడు, మహా:** కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధరకి పత్తిని కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అన్నారు. బుధవారం ఆయన మండల కేంద్రంలోని పత్తి మార్కెట్ యార్డును స్థానిక నాయకులతో కలిసి సందర్శించారు. మార్కెట్ నందు రైతులు, వ్యాపారులు, కార్మికులతో ఆయన మాట్లాడి వారి కష్టనష్టాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తేమ శాతంతో పని లేకుండా కేంద్ర ప్రభుత్వం ప్రకటించిన 8,110 మద్దతు ధరకు పత్తిని కొనుగోలు చేసే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని అన్నారు. అనేక రకాల కారణాలతో మార్కెట్ లో కేవలం ఐదు, ఆరువేలకే పత్తి కొనుగోలు జరుగుతున్నట్లు రైతులు తమ దృష్టికి తీసుకువచ్చారని తెలిపారు. అధిక వర్షాలతో పంటలు దెబ్బతిన్న రైతులు, గిట్టుబాటు ధర లేక తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు. ఖమ్మం మార్కెట్ కు సరి సమానంగా పేరుగాంచిన జూలూరుపాడు మార్కెట్ ను సీసీఐ కేంద్రంగా మార్చి, అన్ని రకాల వసతులను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ నాటి నుండి రైతులు అన్ని రకాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని గుర్తు చేశారు. తమ దృష్టికి వచ్చిన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకుపోయి పరిష్కరించేందుకు కృషి చేస్తానని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా నాయకులు ఎల్లంకి సత్యనారాయణ, నియోజకవర్గ నాయకులు లాకావత్ గిరిబాబు, మండల పార్టీ అధ్యక్షుడు చాపలమడుగు రామ్మూర్తి, ఎదలపల్లి వీరభద్రం, లాకావత్ హేమ్లా నాయక్, వెంకన్న, చందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.



## దేశాభివృద్ధిలో ఇందిరమ్మ సేవలు మరువలేనివి



**ఖమ్మం సిటీ , మహా:** మాజీ ప్రధానమంత్రి ఇందిరాగాంధీ దేశాభివృద్ధికి చేసిన సేవలు మరువలేనివని ఖమ్మం పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. ఇందిరా గాంధీ జయంతిని పురస్కరించుకుని బుధవారం ఖమ్మంలోని గట్టయ్య సెంటర్ లో గల క్యాంపు కార్యాలయంలో ఇందిరాగాంధీ చిత్రపటానికి.. మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మద్దినేని స్వర్ణకుమారి, మాజీ మార్కెట్ చైర్మన్లు మానుకొండ రాధా కిషోర్, మద్ది మల్లారెడ్డి, కాంగ్రెస్ రాష్ట్ర నాయకులు బొర్రా రాజశేఖర్, జిల్లా నాయకులు కొప్పుల చంద్రశేఖర్ లతో కలిసి పూలమాల వేసి ఘన నివాళు లర్పించారు. అంతకుముందు కాంగ్రెస్ జిల్లా కార్యాలయంలో వేడుకలకు హాజరయ్యారు. నగరంలోని పాత మున్సిపల్ కార్యాలయం వద్ద గల ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా.. క్యాంపు కార్యాలయంలో జరిగిన వేడుకల్లో ఎంపీ రఘురాం రెడ్డి మాట్లాడుతూ.. తొలి మహిళా ప్రధానిగా ఎంతో ధైర్య సాహసాలతో పరిపాలన అందించారని, బ్యాంకుల జాతీయక రణ, పేదలకు ఇందిరమ్మ పక్కా ఇళ్లు మంజూరు చేశారని తెలిపారు. ఈ కార్యక్రమాల్లో మాజీ కార్పొరేటర్లు దీపక్ చౌదరి, వద్దే బోయిన నరసింహారావు, టీపిసి సభ్యులు ఉమ్మినేని కృష్ణ, ఇమామ్ భాయ్, మచ్చా రామారావు, కాంగ్రెస్ మండల అధ్యక్షులు బెల్లం శ్రీను, మాజీ ఎంపీపీ బోడా మంగీలాల్, అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు లింగాల రవికుమార్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యడ్లపల్లి సంతోష్, రాష్ట్ర ఓబీసీ సెల్ వైస్ చైర్ పర్సన్ హారికా నాయుడు, నాయకులు మద్ది వీరారెడ్డి, కిరణ్, కాంపాటి వెంకన్న, శ్రీ కళా రెడ్డి, మాజీద్ భాయ్, ఉమర్, గౌస్, కేకేసి జిల్లా అధ్యక్షులు సిహెచ్. విప్లవ కుమార్, పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## జిల్లా స్థాయి టేబుల్ టెన్నీస్ విజేతగా యస్‌బిఐటి విద్యార్థి

**ఖమ్మం సిటీ, మహా:** ఖమ్మం జిల్లా స్థాయి టేబుల్ టెన్నీస్ పోటీలలో తమ కళాశాలకు చెందిన ఎం.బి.ఏ., మొదటి సంవత్సర విద్యార్థి రెడ్డి సాయిశివ ప్రథమ స్థానంలో నిలిచాడని కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. స్థానిక సర్దార్ పటేల్ స్టేడియంలో నిర్వహించిన పోటీలలో జిల్లాకు చెందిన వివిధ ప్రాంతాల నుండి సుమారు 200 మంది క్రీడాకారులు పాల్గొనగా సాయిశివ మొదటి స్థానంలో నిలవడం తమ కళాశాలకు గర్వకారణమని తెలిపారు. ఈ నెల చివరి వారంలో రాష్ట్ర స్థాయి, డిసెంబరు నెల మొదటి వారంలో జాతీయ స్థాయి పోటీలలో కూడా ప్రతిభను కనబరచాలని ఆశించారు. ఈ సందర్భంగా విజేత సాయిశివను కళాశాల యాజమాన్యం అభినందించి సత్కరించారు. కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా౹౹ ఎ.వి.వి. శివ ప్రసాద్, డా౹౹ జె. రవీంద్రబాబు తదితరులు పాల్గొన్నారు.



# ఉద్యమ గుమ్మంలో శతాబ్ది సంబురం

**ఖమ్మం, మహా:** ప్రజా ఉద్యమాల గుమ్మం ఖమ్మంలో శతాబ్ది ఉత్సవ ముగింపు సంబురాలు జరుగుతున్నాయని ఇవి కమ్యూనిస్టు పార్టీ పురోభివృద్ధికి, భవిష్యత్తు ప్రజా ఉద్యమాలకు దోహదం కానున్నాయని సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు తెలిపారు. సభలకు సంబంధించి విస్తృత ఏర్పాట్లు చేస్తున్నామని ఆయన తెలిపారు. ఖమ్మం నగర సమితి సమావేశం బుధవారం స్థానిక గిరిప్రసాద్ భవన్లో ఎస్క జానిమియా అధ్యక్షతన జరిగింది. సభలో హేమంతరావు మాట్లాడుతూ లక్షలాది మంది ప్రజలను కదిలించేందుకు శ్రేణులు పని చేస్తున్నాయని ఇంటింటికి సభ సందేశాన్ని అందజేస్తున్నామన్నారు. దేశంలో జరుగుతున్న బూటకపు ఎన్ కౌంటర్లను వెంటనే నిలిపి వేయాలని ఆయన డిమాండ్ చేశారు. దశాబ్దాల పాటు ప్రజల కొరకు పని చేసిన వారిని పట్టుకొచ్చి కాల్చి చంపుతున్నారని హేమంతరావు ఆరోపించారు. మావోయిస్టు ఏరివేత పేరుతో కేంద్ర ప్రభుత్వం హింసా పూరిత చర్యలకు పాల్పడి మానవత్వాన్ని మంటగలుపుతుందన్నారు. ప్రభుత్వ వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారు దొరికితే విచారించి చట్టం ద్వారా శిక్షించాలని అంతే కానీ అడవుల్లోకి తీసుకెళ్లి ఎన్ కౌంటర్ల పేరుతో హతమార్చే హక్కు ఎవరిచ్చారని హేమంతరావు ప్రశ్నించారు. కార్పొరేట్ల కనుసన్నల్లో మోడీ




ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ప్రకృతి సంపదను కార్పొరేట్లకు కట్టబెట్టే నేపంతో అడవుల నుంచి మావోయిస్టులను తరిమేస్తున్నారన్నారు. మడివి హిడ్మా సహా ఇటీవల జరిగిన ఎన్ కౌంటర్లన్నింటిపైన న్యాయ విచారణ జరిపించాలని ఆయన డిమాండ్ చేశారు. అపరిపక్వతతో కొందరు బిజెపి నాయకులు రెచ్చగొట్టే ప్రకటనలు చేస్తున్నారని సమాజం పట్ల మావోయిస్టు ఉద్యమం పట్ల అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని ఎర్రజెండాలను తుల నాడే ప్రయత్నం చేయడం మానుకోకపోతే ప్రజలే తగు రీతిలో బుద్ధి చెబుతారని ఆయన అన్నారు. ఈనెల 21న సిపిఐ ప్రచార జాతా ఖమ్మంలోకి రానుందని హేమంతరావు తెలిపారు. ఈనెల 15న మహబూబ్ నగర్ జిల్లా గద్వాల్లో ప్రారంభమైన రెండవ జాతా, నవంబర్ 21న ఖమ్మం జిల్లా నేలకొండపల్లిలోకి ప్రవేశించనుందన్నారు. నేలకొండపల్లి, ముదిగొండ, ఖమ్మం, వివిపాలెం, కొణిజర్ల, వైరా, తల్లాడ, ఏన్కూరు మీదుగా కొత్తగూడెం జిల్లాలోకి ప్రవేశిస్తుందన్నారు. దారి పొడవునా ప్రధాన కేంద్రాల్లో సభలు జరుగుతాయని హేమంతరావు తెలిపారు. ఈ జాతాకు శాసన మండలి సభ్యులు నెల్లికంటి –సత్యం, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బాల నర్సింహ నేతృత్వం వహిస్తున్నారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు మహ్మద్ సలాం, జిల్లా కార్యవర్గ సభ్యులు పోటు కళావతి, పగడాల మల్లేష్, మేకల శ్రీనివాసరావు, ఏనుగు గాంధీ, యానాలి సాంబశివరెడ్డి, ఏరియా కార్యదర్శులు నూనె శశిధర్, వరదా నర్సింహారావు తదితరులు పాల్గొన్నారు.

## బిటిపిఎస్‌లో ఐఎన్ టియుసి నూతన కార్యవర్గం

**మణుగూరు, మహా:** తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327 ఐఎన్ టియుసి టీజీ జెన్కో ఆధ్వర్యంలో బుధవారం బిటిపిఎస్ నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. యూనియన్ ప్రెసిడెంట్ పిన్నింటి మాధవరావు



అధ్యక్షతన జరిగిన సమావేశంలో రీజినల్ అధ్యక్షులుగా భూక్య కృష్ణ నాయక్, ప్రధాన కార్యదర్శిగా పొన్నగంటి సాంబయ్య, కోశాధికారిగా సారయ్య, సీనియర్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కె రామయ్య, మహిళ ప్రతినిధిగా ఉమాదేవిలను ఎన్నుకున్నారు. నూతనంగా ఏర్పడిన కార్యవర్గాన్ని బిటిపిఎస్ చీఫ్ ఇంజనీర్ బిచ్చన్నకు పరిచయం చేశారు. ఈ సందర్భంగా కార్మికుల పలు సమస్యలపై ప్రతినిధులు చర్చించారు. కార్మికుల సమస్యలపై సానుకూలంగా స్పందిస్తూ పరిష్కారానికి సహకరిస్తామని చీఫ్ ఇంజనీర్ బిచ్చన్న ఈ సందర్భంగా హామీ ఇచ్చారు. కార్యక్రమంలో టీజీ జెన్కో సెక్రెటరీ సాయిబాబు, ఐటీసీ లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు, కాంగ్రెస్ పార్టీ లేబర్ సెల్ జిల్లా అధ్యక్షులు రామకృష్ణారావు, కేటీపీఎస్ రీజినల్ ప్రెసిడెంట్ డోలి శ్రీనివాసరావు, జెన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణంపై విద్యార్థులకు అవగాహన

**సత్తుపల్లి, మహా:** పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో బుధవారం డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్, నాబార్డ్ సంయుక్తంగా నిర్వహిస్తున్న యంగ్ ఎర్త్ లీడర్స్ కార్యక్రమంలో భాగంగా మెడిసన్



గార్డెన్,కిచెన్ గార్డెన్, వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్,జనరల్ ప్లాంటేషన్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆడిషినల్ డైరెక్టర్ శ్రీనివాస చారి, ఏ.యం.ఓ ప్రభాకర్ రెడ్డి, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ చైర్మన్ లక్ష్మారెడ్డి, యంగ్ ఎర్త్ లీడర్స్ రాష్ట్ర కో. ఆర్డినేటర్ యానాల వెంకట్ రెడ్డి,సత్తుపల్లి మండల విద్యాధికారి ఎన్. రాజేశ్వర రావు లు పాల్గొని మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి పర్యావరణ పై అవగాహన కల్పించి భవిష్యత్తుతరాలకు కలుషితం లేని ప్రకృతిని అందించే విధంగా కృషి చేయాలని అన్నారు. మెడిసన్ గార్డెన్,కిచెన్ గార్డెన్, వాటర్ హార్వెస్టింగ్ పిట్, కంపోస్ట్ పిట్,జనరల్ ప్లాంటేషన్ ల ఉపయోగాలు పిల్లలకు వివరించారు.ఈ కార్యక్రమంలో పుడమి సంపాధకులు రమేష్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల అభివృద్ధి కోసం బీఆర్ఎస్ ధర్నా

**టేకులపల్లి - ఇల్లెందు మహా:** మండలంలోని గుంతలుపడిన రోడ్లను మరమ్మతులు చేయాలని బి ఆర్ ఎస్ ఇల్లందు శ్రేణుల ధర్నా. జిల్లా పార్టీ అధ్యక్షుడు రేగా కాంతారావు పిలుపు మేరకు గత మూడు నెలలుగా జిల్లాలో రోడ్ల మరమ్మత్తుల కోసం ధర్నాలు జరుగుతున్నాయి. అందులో భాగంగానే ఇల్లందు మండల బి ఆర్ ఎస్ నాయకులు రోడ్లను మరమ్మత్తు చేయాలని మండల డెవలప్ మెంట్ ఆఫీసర్ కార్యాలయం ముందు ధర్నాచేసి వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా మండల మాజీ అధ్యక్షులు, మాజీ ఆత్మకమిటి చైర్మన్ బావ్ సింగ్ నాయక్ మాట్లాడుతూ ప్రజల ప్రాణాలతో చెలగాటం అడొద్దని ప్రభుత్వం ఉన్నది ప్రజలకోసమేని , జిల్లాలో డి ఎం ఎఫ్ టి నిధులను ఉపయోగించి రోడ్లను అభివృద్ధి చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు డెరంగుల పోషం, మండల నాయకులు మూలగుండ్ల ఉపేందర్ రావ్, నారపాక యాకయ్య, చిన్నారి,దామెర శ్రీను, రమేష్, అజ్మీరా రాందాస్, భూక్య వీరన్న, లకవత్ రామ్ నాయక్, మంగీలాల్, అంగోత్ ఆంజనేయులు కిరోత్ చిన్న తదితరులు పాల్గొన్నారు.






## సిపిఐ వందేళ్ళ ఉత్సవాలు

**టేకులపల్లి మహా:** టేకులపల్లి మండల సిపిఐ ముఖ్య కార్యకర్తల సమావేశం గుగులోత్ శ్రీను అధ్యక్షతన సమావేశం సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కే సారయ్య పాల్గొని మాట్లాడుతూ సిపిఐ వందేళ్ళ ఉత్సవాల ముగింపు కార్యక్రమాలను విజయవంతం చేయాలని బుధవారం సిపిఐ కార్యాలయంలో జరిగిన సమావేశంలో తెలిపారు. సత వసంతాల వేడుకల్లో సిపిఐ కు పూర్వ వైభవం వస్తుందని. లక్షలాదిమందితో భారీ బహిరంగ సభ ఉమ్మడి ఖమ్మం జిల్లా పట్టణంలో డిసెంబర్ 26వ తేదీన జరుగుతుంది. ఈ బహిరంగ సభకు 40 దేశాల ప్రతినిధులు. భారతదేశ ముఖ్య నాయకులు. వేలాదిమంది జన సేవా దళ్ కార్యకర్తలను సిద్ధం చేస్తున్నామని. సంక్షోభ సమయంలో ప్రజలకు భరోసా కల్పించేందుకు యువతకు శిక్షణ సామాజిక సేవా కార్యక్రమంలో జనసేన భాగస్వామ్యం కావాలని. నవంబర్ 21 రానున్న రాష్ట్ర ప్రజా జాతరకు ఘన స్వాగతం పలకాలని కోరారు ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా నాయకులు గుగులోత్ రామ్ చందర్. మండల నాయకులు అయిత శ్రీరాములు. ఎజ్జు భాస్కర్. జోగా నాగేంద్రబాబు. కే సతీష్. సిహెచ్ కోటేష్. టి లక్ష్మణ్ రాధాకృష్ణ సోనీ కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు

## కుటుంబాన్ని తీర్చిదిద్దిన ఆదర్శవంతురాలు సేవురి

**కారేపల్లి, మహా:** మారుమూల గిరిజనగ్రామంలో ఉన్న తన పిల్లలను ఉన్నత స్థాయిలో తీర్చిదిద్దిన భూక్యా శేవురి ఆదర్శవంతురాలని సీపీఐ(ఎం) జిల్లాకమిటీ సభ్యులు కొండబోయిన నాగేశ్వరరావుఅన్నారు. కారేపల్లి మండలం రూప్లాతండాలో బుధవారం భూక్యా సేవురి సంస్మరణ కార్యక్రమంలో జరిగింది. ఈకార్యక్రమానికి హాజరైన ఆయన సేవురి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్ళు ఆర్పించారు. సేవురి కూమారులు భద్యా, బాలు, లాల్‌సింగ్, వాల్యా, కుమార్తెలు శాంతి, ర%ఖ%్శస్నీ లను పరామర్శించి సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో మాజీ జడ్పీటీసీలు బానోత్ దేవ్లానాయక్, వాంకుడోత్ జగన్, మాజీ సర్పంచ్‌లు భూక్య రంగారావు. ధరావత్ కిషన్. భూక్య సైదా, గ్రామ పెద్దలు తుళ్లూరు వెంకటేశ్వర్లు(బాబు), కరపటి సీతారాములు, మేకల వీరన్న, వడ్డూరి వీరబాబు, అయినాల రామలింగయ్య, సూర సుబ్బారావు. కల్తీ రామచంద్రయ్య, నునావత్ గన్యా,చాగంటి వెంకటేశ్వర్లు, చంద్రు, భూక్య పూల్‌సింగ్, తావూరియా, దస్రు, బద్దులాల్, రవీందర్, బాలాజీ, రాము, హరిదాస్, రవి, వెంకన్న, లక్ష్మణ్, తదితరులు పాల్గొన్నారు.



# పునరుద్పాదక ఇంధన రంగంలో ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీతో సింగరేణి ఒప్పందం



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** సింగరేణి సంస్థ పునరుద్పాదక ఇంధన రంగంలో విద్యుత్ ప్రాజెక్టులను పెద్ద ఎత్తున చేపట్టబోతున్న నేపథ్యంలో ప్రముఖ జాతీయ స్థాయి విద్యుత్ ఉత్పాదక సంస్థ ఎన్టీపీసీ వారి అనుబంధ కంపెనీ ఎన్ జీ ఈ ఎల్ (ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్)తో ఒక కీలక ఒప్పందం కుదుర్చుకుంది. బుధవారం హైదరాబాద్ లో జరిగిన ఒప్పంద కార్యక్రమంలో సింగరేణి సీఎండీ ఎన్. బలరామ్ తో పాటు సంస్థ డైరెక్టర్లు, ఎన్ జీ ఈ ఎల్ తరపున ఉన్నతాధికారులు ఆర్.మౌర్య, బిమల్ గోపాల చారి పాల్గొన్నారు. ఒప్పంద వివరాలను సింగరేణి సంస్థ ఛైర్మన్ ఎన్. బలరామ్ వివరిస్తూ సింగరేణి సంస్థ తన వ్యాపార విస్తరణ చర్యల్లో భాగంగా పలు పునరుద్పాదక ఇంధన రంగంలో ప్లాంట్లను నెలకొల్పాలని నిర్ణయించిందని జాతీయ స్థాయిలో విద్యుత్పాదనలో దశాబ్దాల అనుభవం ఉన్న ఎన్టీపీసీ సహకారాన్ని తీసుకోదలచామని, ఎన్టీపీసీ సంస్థ గ్రీన్ ఎనర్జీ ఉత్పాదన కోసం ఏర్పాటు చేసిన ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ లిమిటెడ్ సంస్థతో కీలక ఒప్పందం కుదుర్చుకున్నామన్నారు. సింగరేణి సంస్థ మేడిపల్లి ఓపెన్ కాస్ట్ గని వద్ద 500 మెగావాట్ల పంప్డ్ స్టోరేజ్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయించిందని అలాగే సోలార్ విద్యుత్తును 5 వేల మెగావాట్లకు పెంచాలని నిర్ణయించిందని మణుగూరు వద్ద జియో థర్మల్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని యోచిస్తోందని, గ్రీన్ హైడ్రోజన్ ప్లాంట్ కూడా నిర్మించాలన్న లక్ష్యంగా ముందుకు పోతున్నామన్నారు. ఈ నేపథ్యంలో విద్యుత్ ఉత్పత్తి రంగంలో అపార అనుభవం గల ఎన్టీపీసీతోనూ అనుబంధ సంస్థ అయిన ఎన్ జి ఈ ఎల్ కంపెనీ తోనూ ఒప్పందం కుదుర్చుకోవడం ఒక శుభ పరిణామం అన్నారు. గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ఏర్పాటులో సాంకేతిక సహాయం లేదా ఉమ్మడి భాగస్వామ్యం అంశం కూడా పరిశీలిస్తున్నామన్నారు. భవిష్యత్ లో సింగరేణి గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ ల ద్వారా ఉత్పత్తి అయిన విద్యుత్తును విక్రయంలోనూ ఎన్టీపీసీ సహకారం తీసుకోనున్నామని తెలిపారు. ఈ సందర్భంగా ఎన్టీపీసీ అనుబంధ సంస్థ ఎన్ జీ ఈ ఎల్ ఉన్నతాధికారి బిజినెస్ డెవలప్మెంట్ హెడ్ బిమల్ గోపాలాచారి, హెడ్ (సివిల్ ఇంజినీరింగ్) ఆర్.ఆర్.మౌర్యలు మాట్లాడుతూ సింగరేణి సంస్థ బొగ్గు ఉత్పత్తితో పాటు గ్రీన్ ఎనర్జీ రంగంలోకి కూడా ప్రవేశించడం ఆహ్వానించదగ్గ పరిణామం అన్నారు. తాము కూడా గ్రీన్ ఎనర్జీ వైపు వేగంగా అడుగులు వేస్తున్నామని ఇరువురి పరస్పర సహకారం భాగస్వామ్యంతో దేశ విదేశాల్లో గ్రీన్ ఎనర్జీ ప్లాంట్ లు ఏర్పాటు చేసే అవకాశం ఉందని పేర్కొన్నారు.

## క్రీడా పోటీలతో సంపూర్ణ ఆరోగ్యం



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానముగా స్వీకరించాలని సింగరేణి ఉద్యోగుల కంపనీ స్థాయి బాస్కెట్ బాల్ టెన్నిస్ పోటీల ముగింపు సమావేశములో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ అండ్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్ అన్నారు. కార్పోరేట్ ఏరియా సిఈఆర్ క్లబ్ నందు వర్క్ పీపుల్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ ఆధ్వర్యంలో గత 2 రోజులగా జరుగుతున్న కంపనీ స్థాయి బాస్కెట్ బాల్ టెన్నిస్ పోటీల బుధవారం ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా జిఎం(పర్సనల్) వెల్ఫేర్ జి.వి.కిరణ్ కుమార్ పాల్గొని విజేతలైన క్రీడాకారులను టీమ్ మేనేజ్మెంట్లను అభినందించి విజేతలకు బహుమతి ప్రధానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడాకారులు గెలుపోటములను క్రీడాస్ఫూర్తితో సమానముగా స్వీకరించాలని, ఓటమి చెందిన టీమ్ లు మరింత పట్టుదలతో కృషి చేసి రాబోయే టోర్నమెంట్లలో విజేతలుగా నిలవాలని కోరారు. సింగరేణి సంస్థ కార్మికుల సంక్షేమ కార్యక్రమాల పట్ల ప్రత్యేక శ్రద్ధ వహిస్తూ క్రీడలకు పెద్దపీట వేస్తున్నదని క్రీడాకారులు ఈ అవకాశాన్ని అందిపుచ్చుకొని గొప్ప క్రీడాకారులుగా ఎదగాలని కోరారు. ఈ బాస్కెట్ బాల్ టెన్నిస్ పోటీల మానసికముగా శారీరకముగా ఆరోగ్యానికి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిజిఎం(పర్సనల్) వెల్ఫేర్ బి.శివ కేశవరావు అధ్యక్షత వహించిన ఈ కార్యక్రమంలో జిఎం(పర్సనల్) వెల్ఫేర్ సిఎస్ఆర్ జి.వి.కిరణ్ కుమార్, గుర్తింపు సంఘం(ఏఐటియూసి) బ్రాంచ్ సెక్రటరీ ఎస్.వి.రమణ మూర్తి, ప్రాతినిధ్య సంఘం(ఐఎన్టియూసి)ఎస్.పీతాంబర రావు పాల్గొన్నారు.

## కేజీబీవీలో బాల్య వివాహాలపై అవగాహన



**కారేపల్లి, మహా :** కారేపల్లి కస్తూర్బా గాంధీ విద్యాలయంలో బుధవారం బాల్య వివాహాలపై అవగా హన కార్యక్రమాన్ని నిర్వహించారు. చైల్డ్ రైట్ కన్వెషన్ వీక్ ను పురష్కరించుకోని విద్యాలయంలో ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించారు. విద్యార్థినులు నాటికలు, పాటలతో అవగాహన కల్పించారు. బాల్య వివాహాలతో అనేక అనర్థాలు చోటుచేసుకుంటాయన్నారు. బాలికలు మానసికంగా, శరీరకంగా ఎదుగుల లేకుండా వివాహాలు చేయటం చట్టవిరుద్ధమని విద్యాలయ స్పెషల్ ఆఫీసర్ సౌజన్య అన్నారు.

## విద్యార్థికి ప్రభు దయాల్ చేయూత



**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** పాత కొత్తగూడెంలో ప్రభుత్వంచే నిర్వహిం చబడుతున్న అర్బన్ రెసిడెన్షియల్ పాఠశాలలో పాక్షిక అనాధలు వీధిబాలు రు విద్యనభ్యసిస్తున్నారు. ఆ పాఠశాలలో దంతెలబోరు గ్రామమునకు చెంది న వట్టె అజయ్ నకు దుస్తులు రాత సామాగ్రి అవసరత గుర్చి తెలుసుకున్న పూర్వ ఎంఈఓ కొత్తగూడెం డాక్టర్ ప్రభు దయాల్ బుధవారం అజయ్ నకు నూతన వస్త్రాలు రాత పుస్తకాలు అందజేసి చక్కగా చదువుకోవాల న్నారు.

## ఇందిరా గాంధీ సేవలు మరవలేనివి



**నేలకొండపల్లి, మహా:** భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ సేవలు మరవలేనివి అని జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్య పేర్కొన్నారు. మండల కేంద్రంలో పార్టీ కార్యాలయంలో బుధవారం ఇందిరా గాంధీ జయంతి ని నిర్వహించారు. ఆమె చిత్ర పటం కు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు... దేశానికి ఆమె చేసిన సేవలను కొనియాడారు. ఆమె స్ఫూర్తి తో నేడు రాష్ట్రంలో పాలన సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వెంకన్న, వంగవీటి నాగేశ్వరరావు, రెడ్డిమల్ల బాబురెడ్డి, గూడవల్లి రాంబ్రహ్మం, లక్కం ఏడుకొండలు, గుడిబోయిన వెంకటేశ్వర్లు, జెర్రిపోతుల సత్యనారాయణ, కడియాల నరేష్, మైశా శంకర్. కొండబాల రాంబాబు, గుడిపాటి ముక్కంటి, కొడిరెక్కల వినోద్, రాయపూడి నారాయణరావు, సుభాన్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాలలను సందర్శించిన స్టేట్ జాయింట్ డైరెక్టర్

**జూలూరుపాడు, మహా:** మండల పరిధిలోని పడమట నర్సాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను, మండల కేంద్రంలోని పెండ్యాల భాగ్యమ్మ మెమోరియల్ ప్రాథమిక పాఠశాలను రాష్ట్ర విద్యాశాఖ జాయింట్ డైరెక్టర్ కె వెంకట నరసమ్మ బుధవారం సందర్శించారు. పాఠశాల ఆవరణంతో పాటు, మరుగుదొడ్లు, తరగతి గదులు, ఆఫీసు రూమ్, వంటశాల, స్టోర్ రూములను క్షుణ్ణంగా పరిశీలించారు. 5.0 స్పెషల్ క్యాంపియన్ లో భాగంగా అన్ని ప్రభుత్వ పాఠశాలలు పరిశుభ్రంగా, పచ్చదనంగా ఉండే విధంగా చూసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. పాఠశాలలో పనికిరాని వస్తువులను తొలగించి శుభ్రపరచాలని ఆదేశించారు. రాబోయే పదవ తరగతి పరీక్షల్లో మంచి మార్కులు సాధించే విధంగా విద్యార్థులను సంసిద్ధం చేయాలని ఆదేశించారు. ఆమె వెంట ఏఎంఓ నాగ రాజశేఖర్, డిస్ట్రిక్ట్ ప్లానింగ్ కోఆర్డినేటర్ సతీష్ కుమార్, భద్రాద్రి కొత్తగూడెం విద్యాశాఖ కమ్యూనిటీ కోఆర్డినేటర్ ఎస్కే సైదులు, మండల నోడల్ ఆఫీసర్ పి సంజీవరావు, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు టి లక్ష్మీనరసయ్య, పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి నేతాజీ, సీతారాములు, జిదుల మహేష్, ధరావత్ నవనీత సాంబశివరావు, జక్కుల శ్రీనివాసరావు, పద్మ ఉన్నారు.



## పిఆర్సి నివేదిక, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలి




**నెలకొండపల్లి,మహా:** పిఆర్సి నివేదిక, ఉపాధ్యాయ పెండింగ్ బిల్లులను తక్షణ విడుదల చేయాలని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు ఎస్కే రంజాన్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక బౌద్ధ క్షేత్రం వద్ద టీఎస్ యుటిఎఫ్ మండల మహాసభ మండల అధ్యక్షురాలు జ్యోతి అధ్యక్షతన జరిగింది. మహాసభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన రంజాన్ మాట్లాడుతూ సుదీర్ఘకాలం పాటు విశిష్టమైన సేవలందించి రిటైర్ అవుతున్న ఉపాధ్యాయులు దాచుకున్న నగదు చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం వహిస్తుందని విమర్శించారు. ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తక్షణమే అప్పు చేసైనా ఉద్యోగ, ఉపాధ్యాయుల బకాయిలు చెల్లించాలని, పెండింగ్ డీఏలను తక్షణమే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం రెండేళ్ల పాటు ఆలస్యంగా ఏర్పాటుచేసిన 8 వ వేతన సంఘం నియామకంలోని నిబంధనలు పిఆర్సి, డిఏ పెంపుదల వర్తించకపోవడం పెన్షనర్ల పాలిట శాపంగా మారాయన్నారు. ఐటీ స్లాబులు సవరించాలని, టెట్ సమస్య పరిష్కారానికి విద్యాహక్కు చట్టంలోని సెక్షన్ 23 సవరించేందుకు కేంద్ర ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు. ఉన్నతాధికారులు అసంబద్ధమైన రేషనలైజేషన్ వర్క్ ఎడ్జస్ట్మెంట్ జీవోలు, రివ్యూ మీటింగ్ లతో తరచుగా ఉపాధ్యాయులను ఇబ్బందులకు గురి చేస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# వయోవృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం




**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** వయోవృద్ధుల సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యమని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ పేర్కొన్నారు. అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమ అధికారిణి స్వర్ణలత లేనినా ఆధ్వర్యంలో బుధవారం ఐడిఓసి సమావేశ మందిరంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్ జ్యోతి ప్రజ్వలన చేసి కేక్ కటింగ్ చేసి వేడుకలను ప్రారంభించారు.

జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రస్తుత రోజుల్లో కుటుంబాలు వయోవృద్ధులను నిర్లక్ష్యం చేసే పరిస్థితులు పెరిగిపోతున్నాయని ఒంటరితనం ఆరోగ్య సమస్యలు ఆర్థిక ఇబ్బందులు వంటి అంశాలు వృద్ధులను బాధిస్తున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. వృద్ధుల సంక్షేమం కోసం ప్రభుత్వం చేపడుతున్న పథకాలను సమర్థవంతంగా అమలు చేయడానికి జిల్లా పరిపాలన కట్టుబడి ఉందని తెలిపారు. పోషణ భృతి పొందాల్సిన వృద్ధులకు చట్ట ప్రకారం భృతి అందుకునేలా జిల్లా సంక్షేమ శాఖ, రెవెన్యూ డివిజనల్ ఆఫీసర్లతో సమన్వయం చేసి వేగవంతమైన చర్యలు తీసుకుంటామని అన్నారు. ఆయుష్మాన్ భారత్ కార్డుల్లోని సమస్యలను పరిష్కరించేందుకు ప్రత్యేక డ్రైవ్‌లు చేపడుతున్నామని వృద్ధులందరికీ ఆరోగ్య జీవన భీమా పథకాలపై అవగాహన కల్పించడానికి ప్రత్యేక క్యాంపులను నిర్వహిస్తామని తెలిపారు. అలాగే కొత్తగూడెం ప్రభుత్వ దవాఖానలో వృద్ధుల కోసం ప్రత్యేక క్యూ లైన్, జిరియాట్రిక్ వార్డ్‌ను ఏర్పాటు చేయించి మెరుగైన వైద్య సేవలు అందజేస్తున్నామని స్పెషలిస్ట్ డాక్టర్లతో వెల్‌నెస్ సెషన్లు నిర్వహించేందుకు చర్యలు ప్రారంభించినట్లు వెల్లడించారు. వృద్ధులను ప్రధానంగా లక్ష్యంగా చేసుకుని జరుగుతున్న సైబర్ మోసాలు ఆన్‌లైన్ ఫ్రాడ్‌లను అరికట్టేందుకు ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్‌కు సంబంధించిన పెండింగ్ సమస్యలు త్వరితగతిన పరిష్కరించేలా సంబంధిత అధికారులకు ఆదేశించినట్లు పేర్కొన్నారు. స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన మాట్లాడుతూ వృద్ధుల కోసం ప్రభుత్వం అందిస్తున్న 2016 రూపాయల చేయూత పెన్షన్‌ను క్రమంగా అందజేస్తున్నామని కొత్త దరఖాస్తుల కోసం ఆన్‌లైన్ వెబ్సైట్ అందుబాటులోకి వచ్చిన వెంటనే ప్రచారం చేసి అర్హులందరికీ దరఖాస్తు చేసే అవకాశం కల్పిస్తామని తెలిపారు. 60 ఏళ్లు నిండిన మహిళలు పదిమంది గ్రూపులుగా ఉన్నట్లయితే వారికి బ్యాంకుల ద్వారా రివాల్యూషన్ ఫండ్స్ అందించే సదుపాయం కల్పించే ప్రయత్నాలు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

## ఫారెస్ట్ ప్లాంటేషన్‌ను సందర్శించిన జిల్లా అటవీశాఖ అధికారి



**జూలూరుపాడు, మహా:** జూలూరుపాడు అటవీశాఖ రేంజ్ రాజారావుపేట, వినోబా నగర్ పరిధిలోని ఫారెస్ట్ ప్లాంటేషన్ ను భద్రాద్రి జిల్లా అటవీశాఖ అధికారి జి కిష్టా గౌడ్ డివిజనల్ ఫారెస్ట్ అధికారి యు కోటేశ్వరరావు తో కలసి బుధవారం సందర్శించారు. ప్లాంటేషన్ లో కలుపు నివారణ చర్యలు తక్షణమే చేపట్టాలని స్థానిక అటవీ శాఖ అధికారులను ఆదేశించారు. అదేవిధంగా రాజారావుపేట పరిధిలోని నేచురల్ ఫారెస్ట్ ను సందర్శించి ఫారెస్ట్ అభివృద్ధికి చర్యలు చేపట్టడంతో పాటు, అటవీ సంరక్షణ బాధ్యతలు, సూచనలు తప్పకుండా పాటించాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఎఫ్ఆర్ఓ ప్రసాదరావు ఫారెస్ట్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇళ్ల స్థలాలు సాధించేవరకు ప్రజా ఉద్యమం ఆగదు




**సత్తుపల్లి, మహా:** ఎర్రజెండా తన ప్రస్థానంలో ఎన్నో అసమాన విజయాలు సాధించిందని, ఈ క్రమంలో కాకర్లపల్లి నిరుపేద ప్రజలు ఇళ్ల స్థలాల సాధనకు కొన్ని నెలలుగా ఎర్రజెండా అండతో పోరాటం చేస్తున్నారని, ఇదే స్ఫూర్తితో ఉద్యమాన్ని ముందుకు కొనసాగించి ఇళ్ల స్థలాలు సాధించేవరకు విశ్రమించేది లేదని రాష్ట్ర సిపిఐ (ఎం) రాష్ట్ర నాయకులు పొన్నం.వెంకటేశ్వరరావు అన్నారు. పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో కాకర్లపల్లి ఇళ్ల స్థలాల సాధన కమిటీ సౌజన్యంతో అదే గ్రామంలోని కన్వెన్షన్ హాల్ లో ఆత్మీయ సమ్మేళ కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పొన్నం ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగిస్తూ కాకర్లపల్లి గ్రామంలో ఇళ్ల స్థలాలు లేని నిరుపేదలకు నిరుపయోగంగా ఉన్న ఎన్టీఆర్ కాలువను స్థానిక సింగరేణి సంస్థ సహకారంతో మట్టితో పూడ్చి సమకూరిన ప్రభుత్వ స్థలాన్ని నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలని డిమాండ్ చేశారు. ఎర్రదళం ఆందోళన చేపట్టిన ప్రతిసారి ప్రభుత్వ ప్రతినిధులు హామీలు ఇస్తున్నారు ఆచరణ విస్మరిస్తున్నారు అన్నారు. కాకర్లపల్లి గ్రామంలో పేదవాడికి ఇళ్ల స్థలాలు ఇచ్చేవరకు ఎర్రజెండా పోరాటం ఆగదని స్పష్టం చేశారు.

## రహదారుల సమస్యలపై నిరసన ధర్నా



**బూర్గంపాడు మహా:** రహదారుల సమస్యలపై బీఆర్ఎస్ పార్టీ మం డల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం నిర సన ధర్నా కార్యక్రమాన్ని చేపట్టారు. భద్రాద్రి కొత్తగూ డెం జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు ఆదేశాలు మేరకు బూర్గంపాడు మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు గోపి రెడ్డి రమణా రెడ్డి ఆధ్వర్యంలో మండలంలో గుం తలు మయమైన ప్రధాన రహదారులు, లింక్ రోడ్డు లు మరమ్మత్తు లు చేయించాలని, మం డల కేంద్రం లో అంబేద్కర్ సెంటర్ నుండీ ర్యా లీ గా వెళ్లి నిరసన ధర్నా చేపట్టి బూర్గంపాడు మండల పరిషత్ అధి కారి ఎంపీడీఓ జమలా రెడ్డికి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భం గా టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు గోపిరె డ్డి రమణారెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభు త్వం ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చటం లో, తీర్చటంలో పూర్తిగా వైఫల్యం చెందిందని ఆయన అన్నారు.

## ఘనంగా ముగిసిన కుంతి దేవి మహోత్సవాలు



**బూర్గంపహాడ్ మహా:** బూర్గంపహాడ్ మండల కేంద్రం లో గత 21 రోజులుగా కుంతీ దేవి మహోత్సవాలు ఘనంగా నిర్వహించారు. బుధవారం చివరి రోజు అమ్మవారి ఊరేగింపు తో ఘనంగా ముగిశాయి. ఈ ఉత్సవాలలో భాగంగా చివరి నాలుగు రోజులు చాలా ప్రత్యేకంగా నిర్వహిస్తూ ఉంటారు. మాలల ఆడబిడ్డగా కొలిచి జరుపుకునే పండుగను కుంతీదేవిశ్రీకృష్ణ పాండవుల మహోత్సవములు అని కూడా అంటారు. రెండేళ్లకు ఒకసారి జరిగే మహోత్సవాలలో భాగంగా చివరి నాలుగు రోజులలో మొదటి ఘట్టం గుంటపొడుచుట ఈ కార్యక్రమంలో గ్రామంలోని ప్రతి ఒక్కరు గుంటపొడిచే కార్యక్రమంలో అత్యంత భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. తరువాత రోజు పుట్ట బంగారం పుట్టనుంచి బంగారం (మట్టి) తీసుకొని అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన వేదికల వద్ద ఉంచారు. మూడవరోజు నోములు కార్యక్రమంలో గ్రామంలోని మహిళలంతా ఉపవాసంతో తమ కుటుంబాలకు మంచి జరగాలని, కోరిన కోరికలు తీరాలని కుంతీదేవికి నోములు, మొక్కుబడులు చెల్లించి మేళ తాళాలతో ఊరేగింపు నిర్వహించారు. నాలుగో రోజు కుంతిదేవి ప్రతిమను పూజారుల సమక్షంలో ఊరేగింపుగా తీసుకువెళ్లి, ప్రత్యేక పూజలు నిర్వహించి ఆడబిడ్డ కు చీర సారే అందించారు. అలాగే చివరి రోజు ఆడబిడ్డ కుంతీదేవి ప్రతిమను ప్రధాన పుర వీధులలో ఊరేగింపు తో ఉత్సవాలు ముగిశాయి.

## పురుగుల మందు తాగి అటవీశాఖ అధికారి ఆత్మహత్య

**పినపాక,మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండలం ఈ బయ్యారం ఫారెస్ట్ రేంజ్ పరిధిలో బందగిరి నగరం ఫారెస్ట్ బీట్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తున్న తులసీరామ్ ఆత్మహత్యకు పాల్పడి బుధవారం మృతి చెందారు. బందగిరి నగరం బీట్ పరిధిలో విధులు నిర్వహిస్తున్నారు. నాలుగు రోజుల క్రితం పురుగుమందు సేవించిన ఆయనను కుటుంబ సభ్యులు హుటాహుటిన హైదరాబాద్ కు తరలించి8 ఎటువంటి ప్రయోజనం లేకుండా పోయింది. ఆయన మృతి పట్ల ఫారెస్ట్ రేంజ్ కార్యాలయం సిబ్బంది సంతాపం తెలిపారు.బీట్ అధికారి తులసీరామ్ఆత్మహత్యకు గల కారణాలు తెలియాల్సి ఉంది. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.



## మాదక ద్రవ్యాల నిర్మూలనకు చర్యలు చేపట్టాలి




**భద్రాద్రి కొత్తగూడెం, మహా:** జిల్లాలో మాదక ద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖలు సమన్వయంతో కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ జితేష్ పాటిల్ ఆదేశించారు. బుధవారం ఐడీఓసీ కార్యాలయం సమావేశ మందిరంలో నిర్వహించిన జిల్లా స్థాయి నార్కోటిక్ కంట్రోల్ కమిటీ జిల్లాలో నమోదవుతున్న కేసులు గంజాయి సాగు నివారణ చర్యలు మాదక ద్రవ్యాల వాడకం నియంత్రణ శాఖలవారీగా చేపట్టాల్సిన కార్యక్రమాలు ప్రజల్లో అవగాహన పెంపు వంటి అంశాలపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ డ్రగ్స్ వినియోగం వల్ల సమాజంపై పడుతున్న ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని శాఖలు నిరంతర పర్యవేక్షణతో కఠిన చర్యలు చేపట్టాలని సూచించారు. పోలీస్ శాఖ నిర్వహిస్తున్న చైతన్యం కార్యక్రమం ద్వారా యువతలో అవగాహన పెరుగుతున్న నేపథ్యంలో దీనిని మరిన్ని గ్రామాలు పాఠశాలలు కళాశాలలకు విస్తరించాల్సిన అవసరం ఉందని అన్నారు. యువతను మాదకద్రవ్యాల అలవాటు వైపు మళ్లకుండా ఆరోగ్యకరమైన దిశలో నడిపేందుకు శని ఆదివారాల్లో క్రీడా కార్యక్రమాలు జుంబా డాన్స్, ట్రెక్కింగ్ వంటి కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ సూచించారు. శ్రీనివాస గుట్టలో ప్రత్యేక ట్రెక్కింగ్ కార్యక్రమం చేపట్టి అక్కడ మొక్కలు నాటే కార్యక్రమాన్ని ప్లాన్ చేయాలని అధికారులను ఆదేశించారు.

FOLLOW: @ANNTELUGU
20-11-2025
WWW. EPAPER.MAHAADAILY.COM
భద్రాద్రి కొత్తగూడెం
మహా పత్రిక
ANN తెలుగు



## ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వ తోడ్పాటు

**ఖమ్మం, మహా:** ఆకాశమే హద్దుగా ఎదిగేందుకు మహిళలకు ప్రభుత్వం తోడ్పాటు అందిస్తుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బుధవారం రఘునాథపాలెం మండల కేంద్రంలో ఎంపిడిఓ కార్యాలయం వద్ద కోటి 35 లక్షల రూపాయలతో చేపట్టనున్న బాల సదనం భవన నిర్మాణ పనులకు జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి శంకుస్థాపన చేశారు. అనంతరం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా వారి చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ గరీబీ హఠావో నినాదంతో పేదల అభ్యున్నతి కోసం నిరంతరం శ్రమించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ 108వ జయంతి సందర్భంగా మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమం ప్రారంభించడం సంతోషంగా ఉందని అన్నారు.

## పట్టపగలు నర్సాపురం లో దొంగల బీభత్సం

**జూలూరుపాడు, మహా:** మండల పరిధి పడమట నర్సాపురం లో పట్టపగలే దొంగలు బీభత్సం సృష్టించిన సంఘటన బుధవారం జరిగింది. స్థానికుల కథనం ప్రకారం హై స్కూల్ బజార్ లో బుధవారం మధ్యాహ్నం బిచ్చగాళ్ళ రూపంలో పిల్లులు పట్టుకుంటామంటూ వచ్చి, తెల్లబోయిన వెంకటేశ్వర్లు, తెల్లబోయిన శ్రీనివాసరావు, లేళ్ళ అప్పిరెడ్డి ఇంట్ల లో ఇత్తడి గంగాళాలు, లేళ్ళ అనిల్ రెడ్డి కి చెందిన ట్రాక్టర్ వ్యవసాయ పనిముట్లు దొంగిలించినట్లు తెలిపారు. విషయాన్ని గుర్తించిన మహిళ తెల్లబోయిన వెంకటేశ్వర్లు కు చెప్పగా, వెంకటేశ్వర్లు రెడ్ హ్యాండెడ్ గా వారిని అడ్డుకొని ప్రశ్నిస్తుండగా వారు వెంకటేశ్వర్లు ను తీవ్రంగా గాయపరచి వారు దొంగిలించిన ఒక వస్తువుతోపాటు, వారి వస్తువులను ఒదిలి పరారైనట్లు తెలిపారు. విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు దొంగలు వదిలి వెళ్ళిన వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల సూచన మేరకు బాధితులు స్థానిక పోలీసులకు ఫిర్యాదు చేసినట్లు తెలిపారు.

## నాణ్యమైన పంట సత్వరమే కొనుగోలు చేయాలి



**ఖమ్మం,మహా:** నాణ్యమైన పంట సత్వరమే కొనుగోలు చేయాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు. మంత్రి తుమ్మల నాగేశ్వర రావు బుధవారం కలెక్టరేట్ లో జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ధాన్యం, పత్తి పంటల కొనుగోలుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో నాణ్యత పరిశీలించి కొనుగోలు చేసిన తర్వాత రైస్ మిల్లుల వద్ద ఎటువంటి కోతలు విధించడానికి వీలు లేదని స్పష్టం చేశారు. గన్ని బ్యాగులు, టార్పాలిన్ కవర్లు అందుబాటులో పెట్టుకోవాలని, ధాన్యం తేమ శాతం రాగానే వెంటనే కొనుగోలు పూర్తి చేసి రైస్ మిల్లులకు తరలించాలని అన్నారు. కౌలు రైతు వద్ద నుంచి కూడా పత్తి పంట మద్దతు ధరకు కొనుగోలు చేయాలని, ధాన్యం కొనుగోలు అనుసరిస్తున్న విధానాన్ని పత్తి పంట కొనుగోలుకు పాటించాలని అన్నారు. తేమ శాతం గ్రామాలలోనే చెక్ చేసుకునేలా చూడాలని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అభిషేక్ అగస్త్య, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి డి. పుల్లయ్య, డిఎస్ఓ చందన్ కుమార్, డిసిఓ గంగాధర్, సివిల్ సప్లైస్ డి ఎం శ్రీలత, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# కోటి మంది మహిళలకు చీరల పంపిణీ







**ఖమ్మం బ్యూరో, మహా:** కోటి మంది మహిళలకు రెండు దఫాల్లో ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం చేపట్టినట్లు సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. బుధవారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించి సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, పొన్నం ప్రభాకర్, వాకాటి శ్రీహరి, పొంగులేటి శ్రీనివాస రెడ్డి , కోమటిరెడ్డి వెంకటరెడ్డి సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రామకృష్ణా రావు లతో కలిసి వీడియో సమావేశం నిర్వహించగా, ఈ వీసీలో మంత్రి తుమ్మల నాగేశ్వర రావు, జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టితో కలిసి జిల్లా కలెక్టరేట్ నుంచి పాల్గొన్నారు. సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ భారతరత్న దేశ మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి సందర్భంగా కోటి మంది మహిళలకు కోటి చీరలు పంపిణీ చేసే కార్యక్రమాన్ని ప్రభుత్వం ప్రారంభించిందని అన్నారు. మహిళలకు సోదరుడిగా పుట్టింటి నుంచి సారె అందిస్తున్నట్లు ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. గ్రామం నుంచి జిల్లా మహిళా సమాఖ్య వరకు ఎటువంటి డ్రెస్ కోడ్ లేని కారణంగా వారికి గుర్తింపు లేకుండా పోయిందని, గత ప్రభుత్వ హయాంలో మహిళలకు ప్రాధాన్యం కల్పించకపోవడం, వడ్డీ లేని రుణాల పంపిణీలో నిర్లక్ష్యం వహించారని అన్నారు. ఇందిరమ్మ చీరల పంపిణీ కార్యక్రమాన్ని పండుగ వాతావరణంలో నిర్వహించాలని, మండల కేంద్రాలలో స్థానిక ఎమ్మెల్యే, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి చీరల పంపిణీ చేయాలని అన్నారు. మహిళల ఉన్నతి తెలంగాణ ప్రగతి పేరుతో ఈ కార్యక్రమం అమలు చేయాలని అన్నారు. మహిళా సంఘాలకు 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలను ప్రభుత్వం అందించిందని అన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో పాటు బస్సులకు యజమానులుగా చేసేందుకు కార్యాచరణ అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టే బాధ్యత కూడా మహిళా సంఘాలకు అప్పగించామని అన్నారు. 554 కోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌళిక సదుపాయాల కల్పనకు అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా మహిళా సంఘాలతో చేపట్టామని అన్నారు. పెట్రోల్ బంక్, సోలార్ పవర్ ప్లాంట్ వంటి అనేక ఆదాయ మార్గాలు మహిళలకు చేర్చాలని ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. శిల్పారామం దగ్గర మహిళా సంఘాల ఉత్పత్తులను విక్రయించేందుకు 150 షాపులను ఇందిరా మహిళా శక్తి బజారు పేరిట ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. మహిళా సంఘాల ఉత్పత్తులను ఆన్ లైన్ ద్వారా విక్రయించేందుకు అమెజాన్ సంస్థతో చర్చలు జరుపుతున్నామని, అంతర్జాతీయ స్థాయిలో మహిళలు తయారు చేసే ఉత్పత్తులకు గుర్తింపు తీసుకుని వచ్చేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. 2034 నాటికి కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దాలని ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. చీరల పంపిణీ సమయంలో ఎఫ్.ఆర్.ఎస్. ద్వారా ప్రతి మహిళ ఫోటో, ఆధార్ కార్డు వివరాలు సేకరించాలని అన్నారు. గ్రామీణ ప్రాంతంలో 18 సంవత్సరాలు వయస్సు నిండిన 65 లక్షల మంది మహిళలకు మొదటి విడతగా ఇందిరమ్మ చీరలు పంపిణీ చేస్తున్నామని, వచ్చే సంవత్సరం మార్చి 1 నుంచి మార్చి 8 వరకు పట్టణ ప్రాంతాలలో 35 లక్షల చీరల పంపిణీ జరుగుతుందని అన్నారు. నవంబర్ 19 నుంచి డిసెంబర్ 9 వరకు పక్కా కార్యాచరణతో గ్రామీణ ప్రాంతాలలో చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని అన్నారు. ప్రతి అసెంబ్లీ నియోజకవర్గానికి ఒక ప్రత్యేక అధికారిని నియమించాలని అన్నారు. పారదర్శకంగా చీరల పంపిణీ కార్యక్రమం పూర్తి చేయాలని, ఎక్కడ ఎటువంటి వివాదాలకు ఆస్కారం లేకుండా విజయవంతంగా చీరల పంపిణీ పూర్తి చేయాలని అన్నారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ మహిళా సంఘాల సభ్యులకే కాకుండా రాష్ట్రంలోని తెల్ల రేషన్ కార్డు ఉన్న 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ చీర పంపిణీ చేసేందుకు చర్యలు చేపట్టినట్లు అన్నారు. గత పాలకులు నిర్లక్ష్యం చేసిన వడ్డీలేని రుణాల కార్యక్రమాన్ని ప్రజా ప్రభుత్వం పునఃరుద్ధరించిందని అన్నారు. మహిళా సంఘాలు ఆర్థికంగా ఎదిగేందుకు వారికి పెట్రోల్ బంక్, ఆర్టీసీకి బస్సులు అద్దెకు ఇవ్వడం, సోలార్ పవర్ ప్లాంట్ వంటి వివిధ వ్యాపారాల స్థాపనకు ప్రభుత్వం ప్రణాళికలు తయారు చేసిందని అన్నారు. గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క ) మాట్లాడుతూ దేశానికి ప్రధాన మంత్రిగా అద్భుతంగా పరిపాలించిన మహా నాయకురాలు ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఆమె స్ఫూర్తితో మహిళలంతా ఎదగాలని ఆకాంక్షిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఇందిరా మహిళా శక్తి సంఘాల సభ్యులకు చీరలు పంపిణీ కార్యక్రమం చేపట్టారని అన్నారు. సెర్ప్ అనే సంస్థ ద్వారా పేదరికం నిర్మూలనకు కృషి చేస్తుందని, ప్రైవేటు వడ్డీ వ్యాపారస్తుల వద్దకు వెళ్లే అవసరం లేకుండా మహిళా సంఘాలకు నేడు 20 లక్షల రూపాయల వరకు బ్యాంకు లింకేజీ రుణాలు పంపిణీ చేస్తున్నామని అన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయాలనే సంకల్పంతో 27 వేల కోట్ల రూపాయల వడ్డీ లేని రుణాలు అందించామని అన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు డాక్టర్ పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, డిఆర్డిఓ సన్యాసయ్య, డిపిఓ ఆశాలత, మున్సిపల్ కమీషనర్లు, ఏపీఎం లు, మండల సమాఖ్య అధ్యక్షులు, కార్యదర్శులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా భవన్ కార్యాలయంలో ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

**పాల్గొన్న ఎమ్మెల్యే పాయం..**





**మణుగూరు మహా:** పినపాక నియోజకవర్గం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం మణుగూరు ప్రజాభవన్ లో మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఇందిరాగాంధీ చిత్రపటానికి ఎమ్మెల్యే వాయ వెంకటేశ్వర్లు పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ ఇందిరాగాంధీ తొలి మహిళ ప్రధానిగా పేరుగాంచారని, దేశ భవిష్యత్తు కోసం ధైర్యంగా ఎన్నో సంస్కరణ చేపట్టిన మహిళ నాయకురాలని, ఆమె ధైర్యసహసాలు ఇప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు. ఇందిరాగాంధీ ఆశయాల సాధనకు ప్రతి కాంగ్రెస్ కార్యకర్తలు నాయకులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పిరినాకి నవీన్, శివ సైదులు, కూరపాటి. సౌజన్య, గొడిశాల రామనాథం తదితరులు పాల్గొన్నారు. దేశ చరిత్రలో చెరగని ముద్ర వేసిన భారత తొలి మహిళా ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరా గాంధీ జయంతి వేడుకలు బుధవారం మణుగూరులో ఘనంగా నిర్వహించారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ నాయకులు గురిజాల గోపి ఆదేశాల మేరకు రేణుక చౌదరి క్యాంపు కార్యాలయంలో రేణుక అక్షర మహిళా మండలి ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి సభ్యులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి, మిఠాయిలు పంచుకుంటూ దేశ అభివృద్ధికి ఆమె చేసిన సేవలను స్మరించుకున్నారు. ఆమె చూపిన ధైర్యసాహసాలు, అచంచల నాయకత్వం నేటి తరానికి శాశ్వత స్ఫూర్తి అని మహిళా మండలి సభ్యులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో రేణుక అక్షర మహిళా మండలి సభ్యులు కోరి శ్యామల, కన్నాపురం వసంత, కన్నాపురం శైలజ, రెడ్డిబోయిన రేణుక, బాడిష పార్వతి తదితరులు పాల్గొన్నారు.

# అధ్వానంగా రహదారులు

**బీఆర్ఎస్ శ్రేణుల నిరసన.. గుంతలరోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టండి**

- బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీల ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం
- ఎంపీడీవో కార్యాలయాల  ముందు నిరసన తెలిపి వినతి పత్రం అందజేత







**పినపాక,మహా:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రేగా కాంతారావు పిలుపుమేరకు ... భద్రాద్రి జిల్లా వ్యాప్తంగా అధ్వానంగా ఉన్న గుంతలరోడ్లకు వెంటనే మరమ్మత్తులు చేపట్టాలని  భద్రాద్రి జిల్లా బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీల ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయాల ఎదుట నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయా మండలాలలోని ఎంపీడీవోలకు బీఆర్ఎస్ నాయకులు రహదారుల సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం అందజేశారు. పినపాక మండల అధ్యక్షులు పగడాల సతీష్ రెడ్డి ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయం ముందు నిరసన తెలియజేశారు. అనంతరం ఎంపీడీవో సంకీర్త్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా మండలాల బీఆర్ఎస్ నాయకులు ,పినపాకలోమాజీ ఎంపీపీ గుమ్మడి గాంధీ, భవాని శంకర్, పోనుగోటి భద్రయ్య,మాజీ ఎంపీటీసీ లు చింతపంటి సత్యం,కాయం శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లు బాగు చేయాలని ఎంపీవోకు బిఆర్ఎస్ వినతి

**మణుగూరు, మహా:** మణుగూరు పట్టణ పరిధిలో రహదారులపై గుంతలు పెరగడం వల్ల వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని పేర్కొంటూ, బిఆర్ఎస్ పార్టీ మండల, టౌన్ కమిటీ నాయకులు సోమవారం స్థానిక ఎంపీడవో పల్నాటి వెంకటేశ్వర్లుకు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు పట్టణంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ.. పట్టణంలోని ప్రధాన రహదారులపై ఏర్పడిన పెద్ద పెద్ద గుంటలతో వాహనాల రాకపోకలు ప్రమాదకరంగా మారుతున్నాయని, ప్రయాణికులు అత్యంత ఇబ్బందులు పడుతున్నారని వారు ఆందోళన వ్యక్తం చేశారు. రోడ్ల దెబ్బతినడంతో వాహనాలు నెమ్మదిగా సాగడం, దుమ్ము, ధూళితో వ్యాపారస్తులు, పాదచారులు తీవ్ర సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. రోడ్ల మరమ్మతులు అత్యవసరమని, వెంటనే పునరుద్ధరణ పనులు చేపట్టాలని వారు ఎంపీవోను కోరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు కుర్రి నాగేశ్వరరావు, కుంట లక్ష్మణ్, వట్టం రాంబాబు,  యాదగిరి గౌడ్, తాతా రమణ, బానోతు లక్ష్మణ్, కాటబోయిన సుజాత, మునుకోటి ప్రమీల, బగ్గం రజిత, జంపేశ్వరి, మడి వీరన్న, కలగూర శంకర్, మేకల రవి, జావేద్ పాషా, జక్కం రంజిత్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

# విస్తృతంగా వాహనాల తనిఖీలు



**ఖమ్మం, మహా:** రాత్రివేళలోపెరుగుతున్న రోడ్డు ప్రమాదాలను అరికట్టే దిశగా మరింత పటిష్టమైన భద్రత చర్యలు చేపట్టాలని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ పోలీస్ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి పోలీసులు ఎక్కడికక్కడ మోహరించి డ్రంకన్ అండ్ డ్రైవ్, వాహన తనిఖీలు చేపట్టారు.అనుమానాస్పద వ్యక్తుల ఫింగర్ ప్రింట్ మొబైల్ చెక్ ద్వారా వేలిముద్రలు సేకరించారు. మద్యం సేవించి పట్టుబడిన వాహనదారులను న్యాయస్థానంలో జైలు శిక్ష, జరిమానాలు విధించేలా పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నారు. జిల్లాలో గుర్తించిన బ్లాక్ స్పాట్లలో బ్యారికేడింగ్, ప్రమాద సంకేత సూచిక బోర్డులు, స్టాపర్స్, సిగల్ లైట్స్, బ్లింకింగ్ లైట్స్ ఏర్పాటు చేసి ప్రమాద నివారణ చర్యలను చేపట్టారు.

# భగవద్గీత పారాయణానికి బంగారు పతకం



**సత్తుపల్లి, మహా:** మండల పరిధిలోని బేతుపల్లి గ్రామానికి చెందిన వేణునూతుల మౌనిక భగవద్గీత పఠనంలో అసమాన ప్రతిభ ప్రదర్శించి బంగారు పతకాన్ని కై వసం చేసుకుంది. బేతుపల్లి గ్రామానికి చెందిన అంకమ్మ తల్లి ఆలయ అర్చక స్వామి ధర్మపత్ని వేణునూతుల.మౌనిక భగవద్గీతలో 18 అధ్యాయాలలో 700 శ్లోకాలను కంఠస్థం చేసింది. ఇటీవల ఆన్లైన్ లో నిర్వహించిన పోటీలో పాల్గొని బంగారు పతకం సాధించింది.ఈ పతకాన్ని మౌనిక మైసూరు దత్త పీఠాధిపతి సచ్చిదానంద స్వామి చేతుల మీదుగా అందుకున్నట్టు మౌనిక తెలిపారు. ఈ విజయాన్ని తన గురువు మాడుగుల రమ్యకు అంకితం చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా బేతుపల్లి గ్రామస్థులు మౌనికపై ప్రశంసలు వర్షం కురిపించారు.

# ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ సంస్థ ధ్యేయం

**మణుగూరు, మహా:** సింగరేణి సంస్థలు పనిచేస్తున్న ఉద్యోగుల ఆరోగ్య పరిరక్షణ సంస్థ ధ్యేయమని ఏరియా ఎస్ఓ టు జిఎం శ్రీనివాసచారి అన్నారు. బుధవారం ఏరియా జిఎం కార్యాలయంలో సింగరేణి సిఎండి బలరాం ఆదేశాల మేరకు మిషన్ హెల్తి సింగరేణి లో భాగంగా ప్రాచీన యోగా దినచర్య కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఓ టు జిఎం శ్రీనివాస్ చారి మాట్లాడారు. ఉద్యోగులు ఆరోగ్యంగా ఉంటే సంస్థ మరింత అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. యోగాను ప్రతి ఒక్కరూ దినచర్యలో భాగంగా చేసుకోవడం వల్ల వ్యక్తిగత ఆరోగ్యంతో పాటు పని సామర్థ్యం పెరుగుతుందన్నారు. అనంతరం యోగా గురువు షణ్ముఖ శివచంద్ర మాట్లాడుతూ యోగా వలన కలిగే ఉపయోగాలపై అవగాహన కల్పించారు. ఆరోగ్య పరిరక్షణకు తీసుకోవాల్సిన చిన్నపాటి సూక్ష్మ వ్యాయామలతో రోగాలను నివారించవచ్చని అన్నారు.

మహా పత్రిక
ANN తెలుగు

# ఎలక్షన్ వార్..!

- ఇక పల్లెల్లో రాజకీయ వేడి
- టికెట్ల వేటలో నేతలు
- హైకోర్టు తీర్పుతో షెడ్యూల్ రద్దు
- త్వరలోనే ముహూర్తం!



**ఖమ్మం బ్యూరో, మహా:** గ్రామ పంచాయతీ ఎన్నికల వేడి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పతాక స్థాయికి చేరింది. టికెట్ల కోసం నాయకుల పరుగులు, అధికారుల సన్నాహాలు, వార్డుల వారీగా హోరాహోరీ పోరుకు సూచనలతో పల్లె రాజకీయాలు రగులుతున్నాయి. పంచాయతీ ఎన్నికలపై నెలకొన్న చిక్కుముడి ఇప్పుడిప్పుడే వీడుతోంది. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలని రేవంత్ రెడ్డి నేతృత్వంలోని కాంగ్రెస్ సర్కార్ చేసిన ప్రయత్నాలు ఫలించకపోవడంతో.. పార్టీ పరంగా ఆ మేరకు సీట్లు కేటాయించాలని నిర్ణయం తీసుకుంది. అయితే, బీసీ రిజర్వేషన్లపై తెలంగాణ హైకోర్టు ఇచ్చిన తీర్పు కారణంగా ఇప్పటికే విడుదలైన పంచాయతీ ఎన్నికల షెడ్యూల్ రద్దయ్యింది. వచ్చే నెల రెండో వారంలో కొత్త షెడ్యూల్ విడుదలయ్యే అవకాశం ఉంది. డిసెంబర్ నెలాఖరులోపు ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాలని కేబినెట్ నిర్ణయించినట్లు తెలుస్తోంది. మార్చి 31లోగా ఎన్నికలు పూర్తైతేనే కేంద్ర ఆర్థిక సంఘం నిధులు రాష్ట్రానికి విడుదలయ్యే అవకాశం ఉండటంతో, ప్రభుత్వం అత్యంత వేగంగా అడుగులు వేస్తోంది.

## ఓటర్ల జాబితాపై ఎస్ఈసీ ఫోకస్!

రాష్ట్ర ఎన్నికల సంఘం ఇప్పటికే ఎన్నికల నిర్వహణకు కసరత్తు మొదలుపెట్టింది. ఇందులో భాగంగా, గ్రామ పంచాయతీల్లో ఓటరు జాబితా సవరణకు ఎస్ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది. ఈ నెల 20 నుంచి 23వ తేదీ వరకు రాష్ట్రంలోని అన్ని గ్రామాల్లో ఓటర్ల జాబితాలను సవరించనున్నారు. 20న దరఖాస్తులు/అభ్యంతరాల స్వీకరణ, 21న పరిష్కారం, మరియు 23వ తేదీన తుది ఓటర్ల జాబితాతో పాటు పోలింగ్ కేంద్రాల ప్రచురణ జరగనున్నట్లు ఎస్ఈసీ ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది.

## టికెట్ల కోసం నేతల లాబీయింగ్

పార్టీ అధిష్టానాలు 'గెలిచే అవకాశాలు ఉన్నవారికే టికెట్' అని స్పష్టం చేయడంతో ఆశావహులు సీనియర్ నాయకులను, ప్రభావశీల నేతలను ప్రసన్నం చేసుకోవడానికి జోరుగా లాబీయింగ్ చేస్తున్నారు. మరోవైపు, ఎన్నికల ప్రక్రియ సజావుగా సాగేందుకు అధికారులు యుద్ధ ప్రాతిపదికన ఏర్పాట్లు మొదలుపెట్టారు. బ్యాలెట్ బాక్సుల తయారీ, సిబ్బందికి శిక్షణ శిబిరాలు, ప్రతి మండలంలో సర్వేలెన్స్ టీమ్‌లు, ఫ్లయింగ్ స్క్వాడ్లు ఏర్పాటు చేయడం చకచకా జరిగిపోతున్నాయి.

# సభ్యుల సహకారంతోనే నేస్తం ట్రస్ట్ సేవలు

## ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి




**బూర్గంపహాడ్ మహా:** 14 సంవత్సరాలుగా అభాగ్యులకు అండగా చేయి చేయి కలుపుదాం చేయూతనిద్దాం అనే నినాదంతో ప్రారంభించిన నేస్తం ట్రస్ట్ 14 వసంతాలు పూర్తి చేసుకోవడం ఆనందంగా ఉందని ట్రస్ట్ చైర్మన్ బత్తుల రామ కొండారెడ్డి అన్నారు. నేస్తం వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ 14 వ వార్షికోత్సవ వేడుకలు మండల పరిధిలోని మొరంపల్లి బంజర గ్రామంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ట్రస్టు సభ్యులందరూ కేక్ కట్ చేసి మిఠాయిలు తినిపించుకున్నారు ఈ సందర్భంగా ట్రస్ట్ చైర్మన్ మాట్లాడుతూ కుటుంబంలోనే సభ్యుల మధ్య భిన్నాభిప్రాయాలు ఉన్న నేటి సమాజంలో నేస్తం ట్రస్టు కుటుంబం మాత్రం ఏకాభిప్రాయంతో ప్రతి ఒక్క సేవా కార్యక్రమం నిర్వహించడం ప్రస్తుత సభ్యుల ఐక్యతకు నిదర్శనమని ఎందుకు సహకరించిన సభ్యులందరికీ ధన్యవాదాలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా తామంతా ఒక్కటిగా మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో చేపట్టబోయే కార్యక్రమాలపై చర్చించారు ఈ కార్యక్రమంలో సెక్రెటరీ ఇండ్ల రాజేష్, సంక సురేష్, బాల నారాయణరెడ్డి, సౌజన్య ,మల్లేశ్వరి, తదితరులు పాల్గొన్నారు.

# పత్తి కొనుగోళ్లపై కేంద్రం వివక్ష..!

**ఖమ్మం బ్యూరో, మహా:** స్వార్థ రాజకీయాల కోసం రైతులను రెచ్చగొట్టవద్దని, తెలంగాణ రైతు రాజ్యంపై బురద జల్లే ప్రయత్నాలు మానుకోవాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వర రావు ప్రతిపక్షాలకు అల్టిమేటం జారీ చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండల తహసిల్దార్ కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పత్తి కొనుగోళ్ల విషయంలో కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ద్వంద్వ వైఖరిని, అలాగే బీఆర్ఎస్ చేస్తున్న దిగజారుడు రాజకీయాలను తీవ్రంగా ఖండించారు.

## ఎకరాకు 7 క్వింటాళ్లు నిబంధన రద్దు చేయాలి

పత్తి కొనుగోళ్లలో కేంద్రం, దాని అనుబంధ సంస్థ సీసీఐ యొక్క కఠిన నిబంధనలపై మంత్రి తుమ్మల తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రధాని నరేంద్ర మోదీ ఒకవైపు కొనుగోళ్లు జరపాలని ప్రకటనలు ఇస్తున్నప్పటికీ, మరోపక్క సీసీఐ ద్వారా 'ఎకరాకు 7 క్వింటాళ్లు' అనే నిబంధన పెట్టడం రైతాంగాన్ని అవమానించడమేనని అన్నారు. ఇటీవల 'మోంటా తుఫాన్' కారణంగా పత్తిలో తేమ శాతం 8 నుంచి 12 శాతానికి పెరిగినందున, కనీసం 20 శాతం వరకు తేమ మినహాయింపు ఇవ్వాలని ఎన్నిసార్లు కోరినా కేంద్రం స్పందించకపోవడం దారుణమన్నారు. ఈ రైతు వ్యతిరేక విధానాల వల్లే జిన్నింగ్ మిల్లులు సమ్మె చేసే పరిస్థితి వచ్చిందని పేర్కొన్నారు. కేవలం పత్తి కొనుగోళ్లే కాకుండా, యూరియా సరఫరా, ధాన్యం సేకరణ వంటి ఇతర అంశాల్లోనూ కేంద్రం తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమ చూపుతోందని విమర్శించారు. అంతేకాక, ఆయిల్ పామ్, పత్తిపై దిగుమతి సుంకం తగ్గించడం వల్ల స్థానిక రైతులు నష్టపోతున్నారని, గతంలో ఉన్న 44 శాతం పామాయిల్ దిగుమతి సుంకాన్ని తక్షణమే పునరుద్ధరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం తీసుకున్న చారిత్రక చర్యలను మంత్రి తుమ్మల ఈ సందర్భంగా గుర్తు చేశారు. ఎన్నికల వాగ్దానం ప్రకారం, దేశంలో ఎక్కడా లేని విధంగా 25 లక్షల 6 వేల మంది రైతులకు ఒకే విడతలో రూ. 2 లక్షల లోపు పంట రుణాలను పూర్తి స్థాయిలో మాఫీ చేసిన దమ్మున్న ప్రభుత్వం తమదేనని స్పష్టం చేశారు. ఆర్థిక వ్యవస్థ కుదేలైనప్పటికీ, తమ ప్రభుత్వం కేవలం ఒక సంవత్సరంలోనే రైతు సంక్షేమం, అభివృద్ధి కోసం రూ. లక్షా ఆరు వేల కోట్లు ఖర్చు చేసిందన్నారు.

## రైతుల ముసుగులో రాజకీయం

పదేళ్ల తమ పాలనలో రైతులను పట్టించుకోకుండా, ధాన్యం కొనుగోళ్లలో వేల కోట్ల అవకతవకలకు పాల్పడి, సివిల్ సప్లైస్ కార్పొరేషన్‌పై రూ. 50 వేల కోట్ల అప్పు భారం పెట్టిన బీఆర్ఎస్, ఇప్పుడు రైతుల ముసుగులో దిగజారుడు రాజకీయాలు చేస్తోందని, ప్రభుత్వాన్ని బదనాం చేయాలని కుట్రలు పన్నుతోందని మంత్రి తుమ్మల తీవ్రంగా ధ్వజమెత్తారు. టీ-బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు లాంటి మేధావులు కూడా వ్యవసాయం గురించి తక్కువ మాట్లాడి, రైతాంగాన్ని అవమానించకుండా ఉంటే మంచిదని హితవు పలికారు. కేంద్రం తక్షణమే రైతు వ్యతిరేక నిబంధనలను ఎత్తివేసి, పత్తి కొనుగోలు పూర్తి స్థాయిలో చేయాలని మంత్రి తుమ్మల డిమాండ్ చేస్తూ తమ ప్రసంగాన్ని ముగించారు.